W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

20-1-2026







08

# ప్రజలగొంతుకగా మహా పత్రిక

## బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

మహా తెలుగు దినపత్రికలో ప్రచురితమయ్యే ప్రజా సమస్యలపై, విద్య వైద్య ఉపాధి రంగాల్లో వెలువడే కథనాల తో పాటు రాజకీయ విశ్లేషణలు సైతం పాఠకులను ఎంతగానో ఆకట్టుకుంటాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహా పత్రిక పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు.



03

# ఈసారి ఖమ్మం ఎంపీగా నేనే పోటీచేస్తా

## నా గెలుపును ఆపే దమమ్ముందా కేటీఆర్?

వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ఖమ్మం నుంచి తానే బరిలో ఉంటానని రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి తేల్చి చెప్పారు. నా గెలుపును ఆపే దమ్ము కేటీఆర్?కు ఉందా? అని సవాల్ చేశారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ప్రజలు తనను ఆడపడుచుగా గుండెల్లో పెట్టుకున్నారన్నారు.



02

# ప్రశాంతంగా టిఈటి పరీక్షలు

## కలెక్టర్ జితేష్ పాటిల్

టీజీ టిఈటి--2026 పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. అబ్దుల్ కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ పరీక్షా కేంద్రంలో సోమవారం నిర్వహించిన పరీక్షకు మొత్తం 17 మంది అభ్యర్థులకు పరీక్ష కేటాయిం చగా, అందులో 12 మంది హాజరు కాగా 05 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా ప్రక్రియ ఎలాంటి అవాంతరాలు లేకుండా స్మూత్?గా కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు.







## కొత్తగూడెం కార్పొరేషన్‌పై

# గులాబి జెండా ఎగురవేస్తాం

- గెలిచే అవకాశం ఉన్న వారికే టికెట్లు
- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు
- పోస్టర్లు, స్టిక్కర్ల ఆవిష్కరణ

02

భద్రాద్రి బ్యూరో, మహా

బీఆర్ఎస్ రోజురోజుకూ మరింత బలోపేతం అవుతుండడాన్ని ఓర్వలేక ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ గద్దెల్ని కూల్చేయ మంటూ రాజ్యాంగబద్ధమైన ముఖ్యమంత్రి పదవిలో ఉండి హింసను ప్రోత్సహిస్తున్నట్లుగా మాట్లాడడం తీవ్ర అభ్యంత రకరమన్నారు. ఎంపీ రవిచంద్ర కొత్తగూడెం తెలంగాణ భవన్‌లో సోమవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు పడిన బకాయిల కార్డు (బాకీ కార్డ్)లు, పార్టీ మునిసిపల్ ఎన్నికల స్టిక్కర్లను విడుదల చేశారు.

# రేవంత్ రెడ్డి దూకుడు తగ్గించుకోవాలి

- కాంగ్రెస్ ఆర్ గ్యారంటీలకు తూట్లు
- డోర్ స్టిక్కర్లు, బాకీ కార్డులను గడపగడపకు పంపిణీ చేయాలి
- మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగరవేస్తాం
- గెలిచే అవకాశం ఉన్న వారికే టికెట్లు
- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు





**భద్రాద్రి బ్యూరో, మహా:** బీఆరచవతీతీచస్ రోజురోజుకూ మరింత బలోపేతం అవుతుండడాన్ని ఓర్వలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. బీఆరచవతీతీచస్ గద్దెల్ని కూల్చేయమంటూ రాజ్యాంగబద్ధమైన ముఖ్యమంత్రి పదవిలో ఉండి హింసను ప్రోత్సహిస్తున్నట్లుగా మాట్లాడడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. ఎంపీ రవిచంద్ర కొత్తగూడెం తెలంగాణ భవన్ లో సోమవారం బీఆరచవతీతీచస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు పడిన బకాయిల కార్డు (బాకీ కార్డ్)లు, పార్టీ మునిసిపల్ ఎన్నికల స్టిక్కర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల ఇంఛార్జి, ఎంపీ రవిచంద్ర పార్టీ మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ నాయకులు నెరవేర్చడం లేదని ఎంపీ రవిచంద్ర దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నకు 76,000 కోట్లు, ఆడబిడ్డలకు 62,500 కోట్లు, వృద్ధులు, దివ్యాంగులకు 50,000 కోట్ల చొప్పున బకాయి పడిందని ఎంపీ వద్దిరాజు వివరించారు. అదేవిధంగా కాలేజీకి వెళ్లే అమ్మాయిలకు స్కూటీల పంపిణీ, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇస్తామన్న తులం బంగారం జాడే లేదన్నారు. కౌలు రైతులు, ఆటో కార్మికులు, నిరుద్యోగ యువతకు చేసిన వాగ్దానాలను నెరవేర్చకపోవడంతో కాంగ్రెస్ పాలనను అన్ని వర్గాల ప్రజలు ఛీదరించుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. పార్టీ ప్రచురించిన డోర్ స్టిక్కర్లు, బాకీ కార్డులను గడపగడపకు అంటించి, ప్రతి ఓటరుతో మమేకమై కాంగ్రెస్ సర్కార్ తప్పిదాలను వివరిద్దామన్నారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 40 శాతం పైగా సర్పంచులను గెలిపించుకున్నామని ఈ ఉత్సాహంతో మనమందరం ముందుకు సాగుదామని ఎంపీ రవిచంద్ర బీఆరచవతీతీచస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

**కార్పొరేషన్ ఎన్నికల్లో గులాబ్ జెండా ఎగరేస్తాం...**

కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఇప్పుడొచ్చినా, ఆ తర్వాత జరిగినా, ఎప్పుడొచ్చినా కూడా మొత్తం 60 డివిజన్లలో బీఆరచవతీతీచస్ విజయఢంకా మోగించడం ఖాయమని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు. కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు చాలా మంది ఉత్సాహంతో ముందుకు వస్తున్నారని, గులాబీ కండువా కప్పుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని ఆయన వివరించారు. పోటీ చేసేందుకు ఆసక్తి కనబర్చే వారంతా పార్టీ జిల్లా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, సర్వే వివరాల ఆధారంగా అభ్యర్థిత్వం ఖరారు చేయడం జరుగుతుందని ఎంపీ రవిచంద్ర తెలిపారు. ప్రజలతో నిత్య సంబంధాలు కలిగిన, పలుకుపడి ఉన్న వారికి ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు నిర్ణయించిన నాయకులకు అభ్యర్థిత్వం లభిస్తుందన్నారు. బీఆరచవతీతీచస్ లో గ్రూప్ రాజకీయాలకు తావులేదని, వనమా వెంకటేశ్వర రావు, రేగా కాంతారావు, రవిచంద్రలకు ఎలాంటి వ్యక్తిగత ఏజెండా లేదని అందరూ కూడా పార్టీ అధినేత కేసీఆర్ గ్రూప్ వారేనని స్పష్టం చేశారు. పార్లమెంట్ సమావేశాలు కూడా మొదలవుతున్నందున ముఖ్యమైన సందర్భాల్లో ఒకటి రెండు సార్లు ఢిల్లీ వెళ్లి వస్తానని, 24 గంటలు పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈ మునిసిపాలిటీలో తిరిగి గులాబీ జెండా ఏగురవేసేందుకు మనమంతా కూడా మరింత క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగుదామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు. పార్టీ నాయకులకు రవిచంద్ర, కాంతారావు, వెంకటేశ్వర రావులు స్టిక్కర్లు, బాకీ కార్డులు, ఓటర్ల జాబితాలు అందజేశారు. ఈ సమావేశంలో మాజీ చైర్?ప?ర్స?న్ కాపు సీతామాలక్ష్మి, దామోదర్, సింధు తపస్వి, వీరయ్య, రాజు గౌడ్, కనకేష్, కొట్టి వెంకటేశ్వర్లు, మల్లెల రవిచంద్ర, బాదావత్ శాంతి తదితరులు పాల్గొన్నారు.





## ఉపాధ్యాయుల హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

**మహా దుమ్ముగూడెం:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీలలో ఉపాధ్యాయులకు ప్రకటించిన హామీలను అమలు చేయాలని టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాలలో టి పి టి ఎఫ్ 2026 నూతన క్యాలెండర్ ను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యోగ ఉపాధ్యాయుల కోసం అనేక ఉచిత హామీలు ప్రకటించిందని ఈ ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగులు కూడా ప్రజల అని గుర్తించి హామీలు నెరవేర్చాలని అన్నారు. పిఆర్సి ప్రకటించి ప్రమాదంలో మరణించిన ఉపాధ్యాయులకు భీమా చెల్లించాలని హెల్త్ కార్డులు గిరిజన సంక్షేమ శాఖ పండిట్స్ పి ఈ టి అప్ గ్రేడ్ చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వృధాగా మిషన్ భగీరథ త్రాగునీరు... బురదమయంగా అంతర్గత రహదారి

- పొంచి ఉన్న రోగాల ముప్పు
- వృధా త్రాగునీరు ని అరికట్టాలి
- పంచాయతీ అధికారులు దృష్టి సారించాలి



**పినపాక, మహా:** గోదావరి మహా నది నుంచి కిలోమీటర్ల దూరం నుంచి నీటిని విద్యుత్తు మోటార్ల ద్వారా తరలించి, తాగడానికి అనుకూలంగా మార్చి రూ. లక్షలు ఖర్చు చేస్తూ ప్రజలకు శుద్ధజలాన్ని భగీరథ పథకం కింద అందిస్తుంటే.. అధికారులు, నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా నేల పాలవుతోంది.మహా కథనం.పినపాక మండలం సీతంపేట పంచాయతీ బెస్తగూడెం లో సురక్షిత మిషన్ భగీరథ నీరు వృధాగా పోతూ అంతర్గత రహదారిపై పారుతుంది. దీనితో ఆ వీధిలోని పరిసరాలు బురద నీరు నిల్వ ఉండి దుర్గంధం వేదజల్లుతుంది. వెరసి ఆ వీధి వాసులు రోగాల భార్యన పడే ఆస్కారం లేకపోలేదు. ఇప్పటికైనా సీతంపేట పంచాయతీ పాలకవర్గం, అధికారులు దృష్టి సారించి వృధాగా పోతున్న మిషన్ భగీరథ కుళాయిలకు క్యాపులు ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నారు.

## ప్రశాంతంగా టిఈటి పరీక్షలు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** టీజీ టిఈటి--2026 పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. అబ్దుల్ కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ పరీక్షా కేంద్రంలో సోమవారం నిర్వహించిన పరీక్షకు మొత్తం 17 మంది అభ్యర్థులకు పరీక్ష కేటాయించగా, అందులో 12 మంది హాజరు కాగా 05 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా ప్రక్రియ ఎలాంటి అవాంతరాలు లేకుండా స్మూత్?గా కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, భద్రతా చర్యలు పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, క్రమశిక్షణను కచ్చితంగా పాటిస్తూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. పరీక్షలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోందని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ స్పష్టం చేశారు.

# పల్లెల్లో పర్యాటక అభివృద్ధితో ఆర్థిక ప్రగతి సాధ్యం

## గ్రామపంచాయతీ సర్పంచుల శిక్షణ తరగతుల్లో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్





**భద్రాద్రి బ్యూరో, మహా:** గ్రామాల సమగ్ర అభివృద్ధిలో గ్రామ పంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను నియమ నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా వినియోగించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సర్పంచులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇన్?స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కెఎసచవతీతీచం ఓల్డ్ క్యాంపస్)లో ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 471 మంది గ్రామ పంచాయతీ సర్పంచులకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని విడతల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు ఈనెల 19 నుండి 23వరకు, వచ్చేనెల 03 నుండి 07 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. తొలి విడతలో భాగంగా జిల్లాలోని 14 మండలాలకు చెందిన 237 మంది నూతన గ్రామ పంచాయతీ సర్పంచులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైందని అధికారులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు గ్రామ పాలన, పరిపాలన విధానాలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమాల లక్ష్యమని అన్నారు. శిక్షణలో భాగంగా పంచాయతీ రాజ్ చట్టం, గ్రామ పాలనలో పాటించవలసిన విధులు, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, సర్పంచుల బాధ్యతలు, కర్తవ్యాలపై సవివరంగా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామ పంచాయతీలకు అందే వివిధ అభివృద్ధి పథకాల నిధులను సక్రమంగా వినియోగించుకుని, ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, ఆరోగ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచులకు సూచించారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అలాగే రోడ్లు వీధిదీపాలు విద్యుత్ స్తంభాలు పబ్లిక్ టాయిలెట్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా సర్పంచులు నిరంతరం పర్యవేక్షించాలని పేర్కొన్నారు. చిన్నారులు బాలింతలకు పోషకాహారం సముచితంగా అందుతున్నదీ లేనిదీ పరిశీలించాలని సూచించారు. అలాగే అక్షరాస్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పోస్ట్ ఆఫీస్?లో ఖాతా తెరిచి సంవత్సరానికి రూ.500 చెల్లిస్తే ఇన్సూరెన్స్ లభించే ఎన్ఎస్పీఎస్ పథకంలో గ్రామస్తులు చేరేలా సర్పంచులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బన్సింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్?రత్ వలి, ఏపీవో రంగ, ఎస్?బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛా సమానత్వం కోసం

# పోరాటం

### గ్రామాల్లో ఐద్వా జెండా పండుగ



**కారేపల్లి , మహా:** మహిళలకు స్వేఛ్చా సమానత్వం కోసం ఐద్వా పోరాటాలు చేస్తుందని ఐద్వా వైరా డివిజన్? అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి అన్నారు. సోమవారం కారేపల్లి మండలం మాణిక్యారం, గాంధీనగర్?లో ఐద్వా జాతీయ మహాసభలు పురస్కరించుకోని జెండాను ఎగరవేశారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ ఈనెల25 నుండి 28 తేదివరకు హైదారాబాద్?లో జరుగు ఐద్వా జాతీయ మహాసభలు దేశంలో మహిళ ఉద్యమాలకు దిశానిర్దేశం చేయనున్నాయన్నారు. మహిళలు అన్నింటిలో ముందున్నా ఇంతా ఆర్థిక, రాజకీయ సాంఘీక సమానత్వంలో రాలేదన్నారు. ఆశాస్త్రీయ భావాలతో మహిళలను వంటింటికే పరిమితం చేసే పాలకుల విధానాలపై చైతన్యం కావాలన్నారు. మహిళలపై పెరుగుతున్న హింస, అత్యాచారాలపై సంఘటీతంగా పోరాడుదామన్నారు. ఈనెల 25న హైదరాబాద్?లో జరుగు ఐద్వా బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐద్వా వైరా డివిజన్? కమిటీ సభ్యులు సురబాక ధనమ్మ, కేసగాని నీలిమ, మేకల స్వరూప రాణి, బానోతు సరోజ తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్‌ను సన్మానించిన ఎంఈఓ

**కారేపల్లి, మహా:** భాగ్యనగర్ తండా గ్రామపంచాయితీ సర్పంచ్ బానోత్ హీరాలాల్‌ను మండల విద్యాధికారి దుగ్గిరాల జయరాజ్ సన్మానించారు. సోమవారం మండల వనరుల కేంద్రానికి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన సర్పంచ్‌ను హిరాలాల్‌ను స్వాగతం పలికిన అధికారులు శాలవతో సన్మానించారు. ఈసందర్భంగా భాగ్యనగర్‌తండా గ్రామపంచాయతీలోని పాఠశా లలో సమస్యలను ఎంఈవో వివరించారు. పాఠశాలలో సమస్యలను ఉన్నతాది. కారుల దృష్టికి తీసుకవెళ్ళి పరిష్కరించాలని సర్పంచ్ కోరారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు వాంకుడోత్ గాంధీ, రాంబాబు, ఉపాధ్యాయులు బానోత్ శ్యామ్, లావుజ్యా లక్ష్మణ్ తదితరులు పాల్గన్నారు.

## రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి సవాల్

**ఖమ్మం, మహా:** వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ఖమ్మం నుంచి తానే బరిలో ఉంటానని రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి తేల్చి చెప్పారు. నా గెలుపును ఆపే దమ్ము కేటీఆర్?కు ఉందా? అని సవాల్ చేశారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ప్రజలు తనను ఆడపడుచుగా గుండెల్లో పెట్టుకున్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తే.. అప్పుడు మోదీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మహిళల బట్టలపై జరుగుతున్న వివాదంపైనా రేణుకా చౌదరి స్పందించారు. మహిళలు ఎలాంటి బట్టలు వేసుకోవాలో చెప్పడానికి మీరు ఎవరు? అని సీరియస్ అయ్యారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకుని పిచ్చి పిచ్చిగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మహిళలను అణగదొక్కాలని ఎవరు చూసినా.. వారికి తగిన గుణపాఠం చెబుతామని వార్నింగ్ ఇచ్చారు.

## బొలిశెట్టి నరసింహయ్య 6వ వర్ధంతి వేడుకలు



**పినపాక, మహా:** మండల పరిధి తోగూడెం పంచాయతీ గోపాలరావు పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ,మాజీ పీసీసీ మెంబర్, స్వాతంత్ర సమరయోధుడు బొలిశెట్టి నరసింహయ్య 6 వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం గోపాలరావుపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బొలిశెట్టి నరసింహయ్య చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. పినపాక మండలానికి బొలిశెట్టి నరసింహయ్య చేసిన సేవలు మరువలేని అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచిగా, ఎంపిటీసీగా గతంలో పనిచేసిన సందర్భం గతంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వెంగళరావు ని గోపాలరావుపేట గ్రామానికి ఆ రోజులలో తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కిందని గుర్తు చేసుకున్నారు. ఆ మహనీయుని స్ఫూర్తితో తోగూడెం పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎప్పటికీ ఎగరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తో గూడెం, గోపాల్ రావు పేట గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## గొల్లమందల శ్రీనివాసరావుకు నివాళులర్పించిన సర్పంచ్ కోడూరు వీర కృష్ణ ఉమాదేవి

**తల్లాడ, మహా:** తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామంలో గొల్లమందల శ్రీనివాసరావు ఇటీవల కరెంట్ షాక్ తో మరణించారు,శ్రీనివాసరావు దశదిన కార్యక్రమం గొల్లగూడెం వారి గృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కోడూరు వీర కృష్ణ ఉమాదేవి హాజరై శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం సానుభూతి తెలియజేశారు.అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వార్డ్ మెంబర్ దుర్గారావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇస్నేపల్లి వీరయ్య, గొల్లమందల సింహాద్రి,సుందర్ రావు, ఇస్నేపల్లి దాసు, ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు( పెద్ద మాదిగ ), ఇసనపెల్లి లక్ష్మణ్, పగిడిపల్లి సురేష్, ఏసోబు, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఇశ్నేపల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## సన్ రైజ్ సంస్థ సేవా కార్యక్రమాలు అభినందనీయం




**తల్లాడ, మహా:** తల్లాడ మండలం నారాయణపురం 3 అంగన్వాడీ కేంద్రాల్లో సామినేని మురారి మనవరాలు కంచేటి తను శ్రీ ప్రియ పుట్టిన రోజు సందర్భంగా బేబి చైర్స్, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు కుర్చీలు, చాపలు, వాటర్ క్యాన్స్, కుక్కర్ లు, టేబుల్స్,మొదలైన సుమారు 20,000 ల రూపాయల విలువైన వస్తువులు సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా వారి ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఏనుగు సురేష్ బాబు మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో అవసరమైన వస్తువులు పంపిణీ చేయటం అభినందనీయం అన్నారు. ఈ వస్తువులు పిల్లల కోసం మరియు గర్భిణీ స్త్రీలకు చాలా చక్కగా ఉపయోగపడతాయి అని చెప్పారు. సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాలతీ దాస్, ఏనుగు కిరణ్ బాబు, ఐసీడీఎస్ సూపర్వైజర్, పంచాయతీ కార్యదర్శి ఎన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనలో మహిళల పాత్ర కీలకం

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు






**భద్రాద్రి బ్యూరో, మహా:** మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించినప్పుడే సమాజం అన్నివిధాలా అభివృద్ధి సాధిస్తుందని పేద కుటుంబాలు ఆర్థికాభివృద్ధివైపు అడుగులు వేస్తాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం కొత్తగూడెం క్లబ్?లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు చెందిన డ్వాక్రా సంఘాల మహిళలకు ఆయన వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 864 పట్టణ స్వయం సహాయక సంఘాలకు సంబంధించి రూ.2,88,35,377ల విలువైన మెగా చెక్కును ఆయన మహిళా ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ మహిళలు పొదుపుతో పాటు చిన్నతరహా పరిశ్రమలు వ్యాపారాల ద్వారా ఆర్థికంగా ఎదగాలని ఇంటి అవసరాలకు, సొంత అవసరాలకు మంజూరైన రుణాన్ని వినియోగించొద్దని సూచించారు. పూర్తిస్థాయిలో రుణాలు పంపిణి చేసి మహిళలకు భరోసా కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. 60 డివిజన్ల నుంచి పెద్ద ఎత్తున హాజరైన మహిళా సంఘాల సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో డి.మధు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, డిఎమచవతీతీచస్ రాజేష్, కొత్తగూడెం, పాల్వంచ మున్సిపల్ మేనేజర్లు రవీందర్, ఎల్ వి సత్యనారాయణ, టిఎలచవతీతీచఫ్ బాధ్యులు ఎంఏ సబీరాబేగం, భారతి, ప్రవల్లిక, స్వరూప, మాజీ కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వరరావు, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, నాయకులు వాసిరెడ్డి మురళి, కొమరి హన్మంతరావు, జక్కుల రాములు, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, నేరెళ్ల రమేష్, గణేష్, కొమారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం






**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల పంపిణీ రైతులకు సాగు ఖర్చు తగ్గించి, దిగుబడిని పెంచే ఉద్దేశంతో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ట్రాక్టర్లు, స్ప్రేయర్లు , ఇతర ఆధునిక వ్యవసాయ పనిముట్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. ఆధునిక సాగు దిశగా అడుగులు,సాంప్రదాయ పద్ధతులతో పాటు ఆధునిక యంత్రాలను వినియోగించుకోవడం ద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రభుత్వ అండ తో రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి రైతుకు సబ్సిడీ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. కూలీల కొరతకు పరిష్కారం దిశగా ప్రస్తుతం వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న కూలీల కొరతను అధిగమించేందుకు ఈ యాంత్రిక పరికరాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. సబ్సిడీపై పరికరాలు అందుకున్న రైతులు ఎమ్మెల్యేకు మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



## పురుగుల మందు తాగి భర్త మృతి



**మహా, దుమ్ముగూడెం:** భార్య పుట్టింటి నుండి తిరిగి ఇంటికి రావడంలేదని భార్యతో వాగ్వాదం చేసుకొని భర్త పురుగుల మందు తాగి మృతి చెందిన ఘటన మండలంలో చిన్న బండిరేవ్ గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై దుమ్ముగూడెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని చిన్న బండిరేవు గ్రామానికి చెందిన బండి రమేష్ (33) అనే వ్యక్తి భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి ఇంటికి రావడం లేదని మనస్థాపం చెందాడు ఈ క్రమంలో జనవరి 12వ తేదీన భార్యకు ఫోన్ చేసి ఇంటికి రావాలని ఆమెతో అనగా తను సంక్రాంతి పండుగ తర్వాత వస్తానని ఆమె రమేష్ కు తెలిపింది. ఈ విషయమై వారి ఇద్దరి మధ్య ఫోన్ లో వాగ్వాదం జరగగా కనికఆవేశంతో భార్య పుట్టింటి నుంచి ఇంటికి తిరిగి రావడం లేదని మనస్థాపం చెందిన రమేష్ పురుగుమందు తాగాడు. గత ఐదు రోజులుగా ఖమ్మంలో మమత ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న రమేష్ సోమవారం మరణించాడు. అందరితో ఎంతో కలివిడిగా ఉండే రమేష్ మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అమలుకున్నాయి. ఫోటోగ్రాఫర్ వృత్తి లో రాణిస్తూ రమేష్ అందరికీ సుపరిచితుడు.కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్సై చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అమావాస్య నాడు అఘాయిత్యం

## ఇంటి ముందు పుర్రె పెట్టి క్షుద్ర పూజలు





**అశ్వారావుపేట, మహా :** అశ్వారావుపేట మండలం నారంవారి గూడెం గ్రామంలో క్షుద్ర పూజల ఆనవాళ్లు కలకలం రేపుతున్నాయి. గ్రామంలోని ఓ ఇంటి ముందు జంతువు పుర్రెను ఉంచి, పసుపు, కుంకుమ, నిమ్మకాయలతో తాంత్రిక పూజలు చేసినట్లు కనిపించడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఇంటి ముందు ఈ దృశ్యాన్ని గమనించిన కుటుంబ సభ్యులు చుటు ట్టపక్కల వారిని పిలవడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఆదివారం అమావాస్య కావడంతో, ఎవరైనా దురుద్దేశంతో తాంత్రిక పూజలు చేసి ఉండవచ్చని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఇది ఆకతాయిల పనిగా జరిగిందా, లేక మూఢ నమ్మకాల ప్రభావంతో ఎవరైనా క్షుద్ర పూజలు చేశారా అనే కోణాల్లో విచారణ చేపట్టారు. ఘటనకు సంబంధించి సీసీ ఫుటేజీలను సైతం సేకరిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో భయాందోళనలు నెలకొనగా, ఇలాంటి మూఢనమ్మకాల చర్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# తహశీల్దార్ రామ్ నరేష్ యాదవ్‌ను సత్కరించిన యాదవ సంఘం



**దమ్మపేట ,మహా :** అత్యంత కీలకమైన దమ్మపేట మండల తహశీల్దార్ పదవీబాధ్యతలు తాజాగా చేపట్టిన రామ్ నరేష్ యాదవ్ ను మండల యాదవ సంఘం నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండల అధ్యక్షులు జోనెబోయిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలువురు యాదవ పెద్దలు శాలువాతో తహశీల్దార్ ను సత్కరించారు. ముందుగా మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ తనను అభిమానించే ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా విధి నిర్వహణ లో నిబంధనల మేరకు ప్రతివారికి భూ వివాదాల పరిష్కారం కోసం పని చేస్తానని హామీ ఇచ్చారు. తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి గా ఈ మండలంలో అత్యున్నత స్థానంలో విధులు నిర్వహించడం పట్ల సంతోషంగా ఉందంటూ మండల యాదవ సంఘం నాయకులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు జోనుబోయిన శ్రీను, మాజీ జడ్పీటీసీ దొడ్డకుల రాజేశ్వరరావు, జిల్లా యాదవ సంఘం నాయకులు యారగొర్ల రాధాకృష్ణ, రాసురి వేణు,నూనె శ్రీనివాసయాదవ్, సాయిల నర్సి, అడ్వకేట్ భవాని కృష్ణ యాదవ్,తాళ్ళ శంకర్ యాదవ్, పాకనాటి శ్రీనివాస్ యాదవ్, సుబ్బారావు, కొప్పుల పూర్ణ తదితరులు పాల్గొన్నారు.చిన్నగొల్లగూడెం గ్రామస్థులు కూడా సోమవారం తహశీల్దార్ ను కలిసి శాలువాతో సత్కరించటం జరిగింది .వారిలో గ్రామశాఖ అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుర్రం మల్లేశ్వరరావు యాదవ్ ,మచ్చుల నాగరాజు ,బచ్చల పండు తదితరులు ఉన్నారు.

# 1380 కోట్లతో సోలార్ గ్రామాల ఏర్పాటుకు చర్యలు





**ఖమ్మం/బోనకల్,మహా:** పైలెట్ ప్రాజెక్టు క్రింద రాష్ట్ర ప్రభుత్వం 1380 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా 81 సోలార్ గ్రామాల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సోమవారం బోనకల్ మండలంలోని రావినూతల మోడల్ సోలార్ గ్రామాన్ని ఎన్.పి.డి.సి.ఎల్. సీఎండి వరుణ్ రెడ్డి, రెడ్కో సీఎండి ఏ. శరత్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి ప్రారంభించి గ్రామస్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఇంటిపై ప్రభుత్వం పూర్తి ఖర్చు భరిస్తూ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసి ఉత్పన్నమైన విద్యుత్తును సొంత అవసరాలకు వినియోగించుకుంటూ, మిగిలింది గ్రిడ్ కు విక్రయించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద 1380 కోట్ల ఖర్చుతో 81 సోలార్ గ్రామాలను తీసుకోవడం జరిగిందని, ఖమ్మం జిల్లాలో 27 గ్రామాలు ఉండగా, అందులో బోనకల్ మండలంలో ఉన్న అన్ని 22 గ్రామాలను 306 కోట్లతో పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక చేశామని అన్నారు. 24 కోట్ల రూపాయలతో రావినూతల గ్రామంలో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి సోలార్ రూఫ్ టాప్ సంవత్సరానికి 14 వేల యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని, అవసరమైన విద్యుత్ మనం వినియోగించుకొని, మిగిలినది గ్రిడ్ కు అమ్ముకుంటే ప్రభుత్వం యూనిట్ కు 2 రూపాయల 57 పైసల చొప్పున చెల్లించడం జరుగుతుందని అన్నారు. గతంలో ప్రజలు విద్యుత్ బిల్లులు చెల్లించేవారని, నేడు అదే విద్యుత్ శాఖ ప్రజలకు నగదు చెల్లించేలా పథకాన్ని రూపొందించామని అన్నారు. ఈ పథకాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని, అవసరం మేరకు మాత్రమే కరెంట్ వాడుకుంటూ మిగిలిన విద్యుత్తు అమ్మడం ద్వారా ఆదాయం పొందాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్త కళల కార్పోరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, విద్యుత్ శాఖ ఇనుగుర్తి శ్రీనివాసా చారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యం ను సాధించేందుకు సాధన చేయాలి



**'నేలకొండపల్లి, మహా :** విద్యార్థులు అనుకున్న లక్ష్యం ను సాధించేందుకు సాధన చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి చైతన్య జైనీ సూచించారు. తన సొంత ఖర్చులతో పదో తరగతి విద్యార్థులకు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థుకు స్నాక్స్ ను అందించే కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... విద్యార్థులు ముందుగా ఓ లక్ష్యం ను ఎంచుకోవాలని అన్నారు. అది సాధించేందుకు నిరంతరం కష్టపడాలని సూచించారు. లక్ష్యం వైపు విద్యార్థులు దూసుకెళ్లాలని సూచించారు. తాను కూడ కష్ట పడి ఈ స్థాయి వచ్చినట్లు తెలిపారు. సమాజం, ప్రకృతి మనకు ఎంతో కొంత అందించిందన్నారు. అందులో మనం కూడ కొంత అందించాలని సూచించారు. విద్యార్థులకు పదో తరగతి ప్రారంభం మాత్రమేన్నారు. ఉన్నత విద్య ను నేర్చుకుని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ప్రతీ విద్యార్థి సీమంతుడుగా నిలబడాలంటే విద్య ఒక్కటే కారణం అన్నారు. పదో తరగతి లో నూరు శాతం ఫలితాలు సాధించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు..పది లో అత్యధికంగా మార్కులు సాధించిన ఇరువురు విద్యార్థులకు తాను సొంతంగా సైకిళ్లు ను అందిస్తానన్నారు. డీఈవో స్పూర్తితో మరి కొంత మంది ఉపాధ్యాయులు విద్యార్థులకు స్నాక్స్ ను అందించేందుకు ముందుకు వచ్చారు. వీరిని డీఈవో అభినందించారు. ఈ కార్యక్రమంలోఏయంవో ప్రభాకర్రెడ్డి, ప్లానింగ్ కో-ఆర్డినేటర్ రామకృష్ణ, యంఈఓ బీ.చలపతిరావు, స్థానిక హెచ్యేం. గోపగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్నజీయర్ స్వామి పాదయాత్రను
# జయప్రదం చేయండి

**నేలకొండపల్లి, మహా:** ఆరోగ్యవంతమైన సమాజం కోసం చిన్న జీయర్స్వామి చేపట్టనున్న పాదయాత్ర ను జయప్రదం చేయాలని అగ్రి అర్టికల్చర్ సోసైటీ ముఖ్య సలహాదారులు నల్లమల్ల వెంకటేశ్వరరావు కోరారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు....విష తుల్యమైతున్న ఆహారం నుంచి ప్రజలను కాపాడుకునేందుకు ప్రతీ ఒక్కరూ ఉద్యమం లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నేటి పరిస్థితుల వలన పర్యావరణ దెబ్బతింటుందని అన్నారు. అంతరించిపోతున్న వివిధ జాతులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. జీవ వైవిధ్యం వైపు దృష్టి మల్లించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రసాయన సాగు కు స్వస్తి పలికి, ప్రకృతి వ్యవసాయం పై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని చిన్నజీయర్ స్వామి చేపట్టిన పాదయాత్ర కు రాజకీయాలకు అతీతంగా మద్దతు పలకాలని కోరారు. ప్రకృతి, వ్యవసాయ ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. మంగళవారం ఉదయం 9.30 గంటలకు పాదయాత్ర ను ప్రారంభిస్తారని తెలిపారు. చిన్నజీయర్ స్వామి తో పాటు ఆర్టీఐ కమీషనర్ పీ.వీ.శ్రీనివాస్, విజయరాం లు పాల్గొంటారని తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో ప్రకృతి వ్యవసాయ రైతు డాక్టర్.చల్లా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కార్పొరేషన్‌ను
# చేజిక్కించుకుంటాం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** త్వరలో జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో అర్హులైన వారికి టికెట్ ఇచ్చి వారిని గెలిపించి కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి, మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి, సహకారంతో స్థానిక నాయకులను సమన్వయంతో కొత్తగూడెం కార్పొరేషన్ పై మూడు రంగుల జెండా ఎగరేస్తామన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో కొత్తగూడెం కార్పొరేషన్ డివిజన్ లలో పోటీ చేసేందుకు ఉత్సాహంగా ఉన్న పలువురు నాయకుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతమంది ఆశావాహులున్నప్పటికీ పోటీ చేసేది ఒక్కరే కాబట్టి పార్టీ టికెట్ ఎవరికిచ్చిన వారి గెలుపు కోసం సమిష్టిగా కృషి చేద్దామమని పిలుపునిచ్చారు. డివిజన్ లో ఉండి నిరంతరం పనిచేసే వారికే ప్రాధాన్యత ఉంటుందని, కార్పొరేటర్, మేయర్ పీఠం గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి 47 వేల కోట్లు

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





**ఖమ్మం(చింతకాని),మహా:** ఖమ్మం జిల్లాలో లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధనకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క సోమవారం చింతకాని మండలం వందనం గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. 2,500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు 35 కోట్ల 75 లక్షలతో చేపట్టిన కొదుమూరు-వందనం ఎత్తిపోతల రెండవ విడత పనులకు, వందనం గ్రామంలో ఎస్సి కాలనీలో కోటి 85 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్ల పనులకు, ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి వందనం పుట్టకోట జెడ్పీ రోడ్డు వరకు 3 కోట్ల 50 లక్షలతో చేపట్టనున్న బీ.టి రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ కొదుమూరు - వందనం లిఫ్ట్ పనులు గతంలో పూర్తి చేసి 2,500 ఎకరాలకు 2013 ప్రాంతంలో సాగు నీరు అందించామని అన్నారు. చింతకాని మండలం చుట్టు నాగార్జున సాగర్ నీళ్ళు ఉన్నప్పటికి కొదుమూరు, వందనం రైతులు సాగు నీరు అందక ఇబ్బందులు పడ్డారని, వీరి ఆవేదన పరిశీలించి 2009 లో ఇచ్చిన మాట ప్రకారం అప్పట్లో మొదటి విడత లిఫ్ట్ పూర్తి చేశామని అన్నారు.కొదుమూరు వందనం లిఫ్ట్ కారణంగా ఎండాకాలంలో కూడా నీరు అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మరో 2,500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కొదుమూరు వందనం లిఫ్ట్ రెండవ ఫేజ్ కు శ్రీకారం చుట్టామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట గత పాలకులు పేద ప్రజలను మోసం చేశారని, ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాద యాత్రలో ప్రతి గ్రామంలో ప్రజలు ఇండ్ల కోసం తాపత్రయం పడటం గమనించి అధికారంలోకి రాగానే 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్ల రూపాయలతో మంజూరు చేసామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని, ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపులు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. జిల్లాలో 2 లక్షల 79 వేల ఎకరాల ఆయకట్టు ఉమ్మడి రాష్ట్రంలో కల్పించామని అన్నారు. ప్రజా ప్రభుత్వం నేడు మరో లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధించేందుకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. మున్నేరు పాలేరు లింకు కెనాల్ ద్వారా లక్షా 38 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, జవహర్ లిఫ్ట్ క్రింద 33 వేల 25 ఎకరాలు, రాజీవ్ ఫీడర్ కెనాల్ ద్వారా 23 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, కొదుమూరు వందనం లిఫ్ట్ ద్వారా 2,500 ఎకరాలు, మంచుకొండ లిఫ్ట్ ద్వారా 2,412 ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు అందించే పనులు చేపట్టామని అన్నారు. నేడు రైతులకు మేలు చేసేందుకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు, వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్, సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్, రైతు భరోసా, రైతు బీమా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగంపై గత 2 సంవత్సరాల కాలంలో ప్రజా ప్రభుత్వం 74 వేల 163 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేయూత ఫించన్, వడ్డీ లేని రుణాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహ జ్యోతి, సన్న బియ్యం వంటి వివిధ సంక్షేమ పథకాలకు 47 వేల 710 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా మన విద్యార్థులు చదువుకోవాలని 100 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశామని, మధిర లో 25 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, రాబోయే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మధిర అసెంబ్లీ 5 మండలాల పరిధిలో కట్టలేరు, మున్నేరు, వైరా నది జలాలు వృథాగా పోకుండా ఆనకట్టలు కట్టిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రజల స్థితిగతులు మెరుగవ్వాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో మహిళలకు 5 వేల కోట్ల రూపాయలు వడ్డి లేని రుణాలు ప్రభుత్వం అందజేస్తున్నదన్నారు.








# పోలీస్ అధికారులంతా బాధ్యతగా పనిచేయాలి

## భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** రాబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీస్ అధికారులంతా బాధ్యతగా పనిచేయాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని పోలీసు అధికారులతో సోమవారం నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులందరూ బాధ్యతగా తమ విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నియమావళిని అనుసరించి పటిష్టమైన ప్రణాళికను తయారు చేసుకోవాలని సూచించారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు ర్యాలీలు, సభలకు అనుమతి తీసుకోవడం తప్పనిసరని ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తప్పవని తెలిపారు.

**పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి..**

జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల ఫైళ్లను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. న్యాయాధికారులతో సమన్వయంతో కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ప్రజలు సైబర్ క్రైమ్స్ బారిన పడి తమ డబ్బును కోల్పోకుండా నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రౌడీ షీటర్లు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి రవాణా, మట్కా, పేకాట, కోడి పందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి హాట్ స్పాట్స్ నందు నిత్యం పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఫోక్సో కేసుల్లోని నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పి చంద్రభాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్, సిఐలు ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపాలనలో సర్పంచ్‌లు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి



**ఖమ్మం, మహా:** గ్రామాభివృద్ధిలో సర్పంచ్ పదవిని ఒక హోదాగా కాకుండా బాధ్యతగా తీసుకుని, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు కోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం నగరంలోని టిటిడిసీ సమావేశ మందిరం నందు జిల్లాలో నూతనంగా గెలుపొందిన గ్రామ పంచాయతీ సర్పంచులకు సోమవారం నుండి ఐదురోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులలో అదనపు కలెక్టర్ పి.శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని గ్రామ పాలనలో సర్పంచ్ ల పాత్ర బాధ్యతలు ప్రజలకు అందించవలసిన సేవలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజల మన్ననలు పొంది సర్పంచులుగా ఎన్నికైన సందర్భంగా ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు అత్యంత పోటాపోటీగా జరిగేవని అలాంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని గెలవడం గొప్ప బాధ్యతను తెచ్చిపెడుతుందని గుర్తు చేశారు. గ్రామ పాలనలో పంచాయతీ సెక్రెటరీతో సమన్వయం చేసుకుంటూ సమర్థవంతమైన పరిపా లన అందించాలని సూచించారు. గ్రామాలలో పారిశుధ్యంపై దృష్టి సారించాలని ప్రతి రోజు ఉదయం ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ జరగాలని, గ్రామ ప్రజలు బయటకు వచ్చే సమయానికి ఊరంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీధి దీపాల నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని, ప్రతి కాలనీతో పాటు ప్రధాన కేంద్రాల్లో సరిపడా వీధి లైట్లు ఏర్పాటు చేసి నిర్వహణ చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందిం చేందుకు నర్సరీలు అభివృద్ధి చేయాలని, ఉన్న చెట్లకు నీరు పోయడం, కొత్త మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీకి మరింత ఆదాయం పెరిగేలా సరైన సమయంలో పన్నుల వసూలు చేపట్టాలని, తద్వారా పంచాయతీ నిధులు సమకూర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కార్పొరేషన్‌ను చేజిక్కించుకుంటాం

- అర్హులకే కాంగ్రెస్ టికెట్
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న
- కార్పొరేటర్ ఆశా వాహుల నుండి దరఖాస్తులు తీసుకున్న డీసీసీ



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** త్వరలో జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో అర్హులైన వారికి టికెట్ ఇచ్చి వారిని గెలిపించి కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి, మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి, సహకారంతో స్థానిక నాయకులను సమన్వయంతో కొత్తగూడెం కార్పొరేషన్ పై మూడు రంగుల జెండా ఎగరేస్తామన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో కొత్తగూడెం కార్పొరేషన్ డివిజన్ లలో పోటీ చేసేందుకు ఉత్సాహంగా ఉన్న పలువురు నాయకుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఎంతమంది ఆశావాహులున్నప్పటికీ పోటీ చేసేది ఒక్కరే కాబట్టి పార్టీ టికెట్ ఎవరికిచ్చిన వారి గెలుపు కోసం సమిష్టిగా కృషి చేద్దామమని పిలుపునిచ్చారు. డివిజన్ లో ఉండి నిరంతరం పనిచేసే వారికే ప్రాధాన్యత ఉంటుందని, కార్పొరేటర్, మేయర్ పీఠం గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆమె స్పష్టం చేశారు.

# గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయానికి ఇల్లందు గ్రంథాలయానికి ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ ను రైటింగ్ పాడ్స్ పుస్తకాలను వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కల్పన మాట్లాడుతూ జీవితాంతం సేవా దృక్పథంతో నా జీవితాన్ని ఎంచుకున్నానని నా సాయశక్తుల పరిధిలో ఉన్నంతవరకు పోటీ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు తన వంతు సహాయం అందిస్తానని ఈ సహాయాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉండాలని గ్రంథాలయాలకు మంచి పేరు తేవాలని కోరారు. గ్రంథ పాలకురాలు మృదుల మాట్లాడుతూ అన్ని దానముల కన్నా విద్యా దానం చాలా గొప్పదని ఎన్నో విధాలుగా కొన్ని ఫౌండేషన్ వారు సహాయ సహకారాలను అందిస్తూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్నందుకు వారికి గ్రంథాలయం తరుపున కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజలగొంతుకగా మహా పత్రిక

## పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

## తెలంగాణ తల్లి విగ్రహం ముందు మహా పత్రిక క్యాలండర్ ఆవిష్కరణ






**భద్రాద్రి బ్యూరో, మహా:** మహా జాతీయ దినపత్రికలో ప్రచురితమయ్యే ప్రజా సమస్యలపై, విద్య వైద్య ఉపాధి రంగాల్లో వెలువడే కథనాలతో పాటు రాజకీయ విశ్లేషణలు సైతం పాఠకులను ఎంతగానో ఆకట్టుకుంటాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆరచవతీతీచస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి జిల్లా రైటర్ బస్తి ప్రాంతంలో ఉన్న జిల్లా తెలంగాణ భవన్ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ముందు సోమవారం "డైనమిక్ మహా జాతీయ దినపత్రిక క్యాలెండర్ను" రేగా కాంతారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా మహా పత్రిక నిలుస్తుందన్నారు. ఇదే ఒరవడిని ఇక ముందు కూడా కొనసాగించాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను నిర్భయంగా వెలికి తీసి ప్రజలకు అందించడం గొప్ప విషయం అన్నారు. సమాజంలో నెలకొన్న సమస్యలను గుర్తించి ప్రజల గొంతుకగా నిలవడమే మీడియా ధర్మమని అన్నారు. ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వానికి చేరవేసే విషయంలో మహా పత్రిక కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. మహా పత్రిక ప్రారంభించిన కొద్ది సమయం లోనే లక్షలాది మంది పాఠకులను సంపాదించుకోవడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ మిత్రులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# సీఎం రేవంత్ రెడ్డిపై ఎస్పీకి రేగా ఫిర్యాదు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ఖమ్మంలో జరిగిన బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, భారత రాష్ట్ర సమితి(బీఆరచవతీతీచస్) పార్టీని లక్ష్యంగా చేసుకొని చేసిన తీవ్ర అభ్యంతరకర రెచ్చగొట్టే విధంగా మాట్లాడిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సోమవారం భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు భారత రాష్ట్ర సమితి (బీఆరచవతీతీచస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ బీఆరచవతీతీచస్?ను 100 మీటర్ల గోతిలో పాతాలని, ఊర్లలో బీఆరచవతీతీచస్ దిమ్మలు కూలలని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం దారుణం అన్నారు. రాజకీయ విమర్శల పరిధిని దాటి, బీఆరచవతీతీచస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులపై హింస, బెదిరింపులు, దాడులకు పరోక్ష పిలుపులుగా మారే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఈ తరహా మాటలు మాట్లాడటం వల్ల గ్రామస్థాయిలో రాజకీయ ఉద్రిక్తతలు పెరిగి, శాంతి భద్రతలకు తీవ్ర భంగం కలిగే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికే బీఆరచవతీతీచస్ శ్రేణుల్లో భయం, అసురక్షిత భావన నెలకొందని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి నాయకత్వం వహించిన కేసీఆర్ పై ఈ విధమైన ద్వేషపూరిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అన్నారు. రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నా హింసను సూచించే భాషను సహించబోమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై చట్టపరంగా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రసంగానికి సంబంధించిన వీడియో, ఆడియో, సోషల్ మీడియా ఆధారాలను సేకరించి భద్రపరచాలనీ, బీఆరచవతీతీచస్ నాయకులు, కార్యకర్తలపై ఎలాంటి దాడులు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీని ఫిర్యాదులో కోరడం జరిగిందన్నారు.

## బీఆర్ఎస్ నాయకులపై వేధింపుల పర్వం..

ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హరీష్ రావుకు నోటీసులు ఇచ్చి రావాలని కోరడం హాస్యాస్పదంగా ఉందని రేగ కాంతారావు అన్నారు. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమీలేదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని బీఆరచవతీతీచస్ నేతలను వేధించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని రేగా కాంతారావు మండిపడ్డారు.